# టాయిలెట్స్ లేక ప్రజల అవస్థలు

గరిడేపల్లి,మేజర్‌న్యూస్‌: మండల కేంద్రంలో టాయిలెట్స్ లేక ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు.మండల కేంద్రం కావడంతో అన్ని గ్రామాల ప్రజలు రోజువచ్చి వెళ్తుండటంతో పాటు ప్రయాణికుల రద్దీ కూడా అధికంగా ఉంటుంది. వెంటనే అధికారులు స్పందించి టాయిలెట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌తో పాటు పోలీస్టేషన్ ఎదురుగా కల్మల్‌చెర్వు రోడ్డులో టాయిలెట్స్ ఏర్పాటు చేస్తే ప్రజలకు సులభంగా ఉంటుంది.నేరేడుచర్ల,మిర్యాలగూడ, హుజూర్‌నగర్ ప్రాంతాలకు వెళ్లాలంటే ప్రధాన సెంటర్ గరిడేపల్లి అవుతుంది. కోదాడ,సూర్యాపేట బస్సులుఈ ప్రధాన రహదారి గుండా వె ళ్తుం టాయి.ఇప్పటికైనా అధికారులు స్పందించి మండల కేంద్రంలో టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని మండల ప్రజలు,ప్రయాణికులు కోరుతున్నారు.

నేటి దినపత్రిక సూర్య 18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 16, జనవరి 2025 పేజీలు - 8

# సాగు చేయని భూములను క్షేత్రస్థాయి పరిశీలనలో గుర్తించాలి

## సాగు చేయు భూములకే రైతు బరోసా

### జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్



సూర్యాపేట (కలెక్టరేట్), మేజర్‌న్యూస్ : సాగు చేయని భూములను క్షేత్రస్థాయి పర్యటనలో గుర్తించి వారిని రైతుబరోసా పథకానికి అనర్హులుగా గుర్తించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. బుధవారం సూర్యాపేట తహశీల్దార్ కార్యాలయంలో గురువారం నుంచి గ్రామాల వారీగా జరిగే క్షేత్రస్థాయి పర్యటనల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు సమన్వయం చేసుకుంటూ జనవరి 16 నుండి 20 వరకు గ్రామాల వారీగా క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ సర్వే నంబర్ ప్రకారం సాగుచేయని భూములను గుర్తించాలన్నారు. సాగు చేయని భూములలో రాళ్లు, గుట్టలను సర్వేయర్ ద్వారా వివరాలు సేకరించాలని, పట్టణంలోని లేఅవుట్‌లు, నాలా గా మార్చిన భూములను, ఇండస్ట్రీలకి సంబంధించిన వివరాలను మున్సిపల్ కమీషనర్ ద్వారా సేకరించాలని సూచించారు. సాగుచేయని భూముల వివరాలను మిగతా 2లో

# ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

## విధులకు హాజరుగాని సిబ్బందిని మొత్తాన్ని ఉద్యోగాల నుండి తొలగించిన కలెక్టర్

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : ముందస్తు అనుమతి లేకుండా గుర్రం పోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సిబ్బంది మొత్తానికి మొత్తం విధులకు గైర్హాజరు కావడంపై ఆగ్రహించిన జిల్లా కలెక్టర్ గుర్రంపోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది అందరిని ఉద్యోగం నుంచి తొలగించడం, రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులను విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగింది. బుధవారం ఆమె గుర్రంపోడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ సందర్భంగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌తో సహా ఎవరు విధులలో లేరు అందరూ విధులకు గైర్హాజరయ్యారు. ప్రభుత్వం బుధవారం ఎలాంటి సెలవును ప్రకటించనప్పటికీ బాధ్యత లేకుండా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది మొత్తం ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడం సోచనియమని కలెక్టర్ అన్నారు. కాగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం హెల్త్ అధికారి హరిలాల్ మాత్రం ఉపనియామకంపై ఇతర చోట పనిచేస్తున్నారు. కాంటాక్ట్ పద్ధతిపై పనిచేస్తున్న ఫార్మసిస్టు శ్యామ్, ల్యాబ్ టెక్నీషియన్ సంధ్య, డేటా ఎంట్రీ ఆపరేటర్ మాధవి, అటెండర్ శ్రీనివాస్, అరుణ జ్యోతి, ఎల్లమ్మలను ప్రభుత్వ ఉద్యోగాల నుండి తొలగిస్తున్నట్లు తెలిపారు. అలాగే అటెండర్ లక్ష్మీనారాయణ, ఫార్మసిస్ట్ భాగ్యమ్మ రెగ్యులర్ ఉద్యోగులను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయ్యే ప్రతి ఉద్యోగిపై ఇలాంటి చర్యలే తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం, వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నప్పటికీ ప్రజల ఆరోగ్య సంక్షేమాన్ని గాలికి వదిలేసి సిబ్బంది మొత్తం గైర్హాజరు కావడం బాధాకరమని, అందువల్లనే అందరినీ ఉద్యోగాల నుంచి తొలగించడం లేదా విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు.





# ఇందిరమ్మ ఇండ్ల పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్గొండ జిల్లా బ్యూరో**

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను నల్గొండ జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఇందుకుగాను పక్కా ప్రణాళికతో గ్రామాలకు వెళ్లాలని అన్నారు. ఈ నాలుగు పథకాలను రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అమలు చేయనున్న దృష్ట్యా ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఆయా పథకాలకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన, గ్రామసభల నిర్వహణ, అర్హుల జాబితా ఆమోదం వంటివి పూర్తి చేయాలని చెప్పారు. ఈ పథకాల పకడ్బందీ అమలు కోసం నియోజకవర్గాల వారిగా ప్రత్యేక అధికారులను నియమించడమే కాకుండా, జిల్లా అధికారులు మండల స్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించే విధంగా ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల అమలుపై బుధవారం ఆమె ఉదయాదిత్య భవన్లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ నాలుగు ప్రాధాన్యత పథకాల అమలుకు సూచనలు ఇస్తూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎలాంటి మిగతా 2లో

# ఏ.యస్.ఐలకు యస్.ఐలుగా పదోన్నతి

- పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచే విదంగా పనిచేయాలి
- పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయి
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



వివరాలు 2లో

# రామేశ్వరమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం సూర్య పత్రిక రిపోర్టర్ పోలా అశోక్ మాతృమూర్తి రామేశ్వరమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ మంగళవారం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ధైర్యం కోల్పోకుండా జీవితం కొనసాగించుకోవాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి, బాదేపల్లి పులిరాజు గౌడ్, పూల యాదయ్య ముదిరాజ్, రామకృష్ణ, గడ్డం శేఖర్ గౌడ్, గ్యార పోచయ్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, బండారు సీతారాములు, నరసింహ, పోలిశెట్టి సత్యనారాయణ, ఊరే సురేష్, మంచికంటి శంకర్, పలువురు వ్యాపారస్థులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, బంధువులు తదితరు పరామర్శించారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

వివాదాలకు తావు లేకుండా ఈ పథకాలను అమలు చేయాలని చెప్పారు. రైతు భరోసాకి సంబంధించి భూభారతి పోర్టల్ నుండి పట్టాదారు పాసుపుస్తకాలు కలిగి ఉన్న వారి వివరాలన్నిటిని హార్డ్ కాపీలను మండల వ్యవసాయ అధికారికి డేటా ఇవ్వడం జరుగుతుందని, మండల వ్యవసాయ అధికారి ,తహసిల్దారులు బుధవారమే సంబంధిత డేటాను డౌన్లోడ్ చేసుకొని ఈనెల 16 నుండి 20 వరకు గ్రామాలలో సర్వే నంబరు వారిగా సర్వే చేసి వ్యవసాయానికి యోగ్యం కాని భూములను గుర్తించే పనిని చేయాలని ఆదేశించారు. ఈ బృందంలో వ్యవసాయ విస్తరణ అధికారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లేదా ఎవరైనా ఒక రెవెన్యూ అధికారి ఉండాలని, వీరు వ్యవసాయయోగ్యం కానీ భూములను కేటగిరి వారిగా నమోదు చేయాలని, ఇందులో లే అవుట్లు, ప్లాట్లు, ఇండ్లు ,రాళ్లు రప్పలు, గుట్టలున్న భూములు, తదితర భూములను ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం గుర్తించి ప్రభుత్వం పంపించిన ప్రొఫార్మాలో నింపాలని ఆదేశించారు. దీనిని తహసిల్దారు, వ్యవసాయ అధికారి ధ్రువీకరించాలన్నారు. ఈనెల 21 నుండి 24 వరకు గ్రామపంచాయతీ వారిగా గ్రామసభలు నిర్వహించి ఇలా గుర్తించిన వ్యవసాయానికి యోగ్యం కాని భూముల చదివి వినిపించి ఆమోదం తీసుకోవాలని ,అదే సమయంలో ఎప్పటికప్పుడు డేటాను ఆన్లైన్ చేయాలని తెలిపారు. ఈనెల 25న జిల్లా ఇన్చార్జి మంత్రితో అర్హుల జాబితా ఆమోదం తీసుకుని, ఈనెల 26 నుండి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 2023- 24 సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద కనీసం 20 రోజులు పని చేసిన వారి జాబితా రాష్ట్రస్థాయి నుండి గ్రామసభల నిర్వహణలోపు వస్తుందని, ఆ జాబితాను గ్రామసభల్లో చదివి వినిపించి ఆ జాబితా పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే పది రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. నూతన రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులన్నింటిని గ్రామసభల్లో చదివి వినిపించి ఆమోదం తీసుకోవాలని, ఈనెల 26న కనీసం 10% నూతన రేషన్ కార్డులు ఇవ్వాల్సి ఉంటుందని ఆ విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో అర్హత పొందిన ఆన్లైన్ డేటా జాబితాను రెండు రోజుల్లో సూపర్ చెక్ పూర్తి చేయాలని, అలాగే ఏదైనా గ్రామం, మండలానికి సంబంధించి బదిలాయించే దరఖాస్తులను సైతం ఈనెల 17 లోగా పూర్తి చేయాలని చెప్పారు. ఈనెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో ప్రాధాన్యత క్రమంలో లబ్ధిదారుల జాబితాను ఆమోదించాలని, అనంతరం జిల్లా ఇన్చార్జి మంత్రితో జాబితాను ఆమోదించి పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని ఆమె వెల్లడించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్డిఏ శేఖర్ రెడ్డి, వ్యవసాయ శాఖ జెడి శ్రావణ్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# నెల్లికంటి పార్వతమ్మ మృతదేహాన్ని సందర్శించిన కంచర్ల భూపాల్ రెడ్డి



నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి నెలికంటి సత్యం తల్లి పార్వతమ్మ మరణించడంతో వారి స్వగ్రామం మునుగోడు మండలం ఏలగలగూడెంలోని వారి నివాసంలో వారి భౌతిక దేహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఐ నాయకులు ఆదిరెడ్డి బిఆర్ఎస్ నాయకులు గుర్రం వెంకట్ రెడ్డి, నల్లగొండ పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస రెడ్డి, మెరుగు గోపి కందుల లక్ష్మయ్య ఉట్కూరు సందీప్ రెడ్డి తదితరులు నివాళులర్పించినవారిలో ఉన్నారు.

# భూమిలేని వ్యవసాయ కార్మికులకు 12 వేల రూపాయలు ఇవ్వాలి

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు డిమాండ్



నూతనకల్, మేజర్‌న్యూస్ : భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ 12 వేల రూపాయలు వెంటనే విడుదల చేయాలని, అందుకు అన్ని సంఘాలు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మికులు-పాలకుల వాగ్దానాలు-సంక్షేమ పథకాల అమలు" అనే అంశం పై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొనిమాట్లాడుతూ భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ జాబ్ కార్డు ద్వారా 100 రోజులు పని పొందిన కుటుంబాల ఆధార కార్డు, పట్టాదారు పాస్ బుక్ ఆధారంగా రూ.12 వేల పథకానికి ఎంపిక చేయబోతున్నట్టుగా వార్తలొస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం విధివిధానాలు ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. లబ్ధిదారులను కుదించేందుకు కుట్ర జరుగుతుందన్న అనుమానాలను నివృత్తి చేయాలని కోరారు. గ్రామ సభల ద్వారానే లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే విధివిధానాల రూపకల్పనకు వ్యవసాయ కార్మిక సంఘాలతో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని అన్నారు. జాబ్ కార్డు కలిగిన వారితోపాటు వలస కార్మికులను, కూలి పని చేసుకొని బతికే పేదలందరినీ అర్హులుగా ఎంపిక చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు కొత్తగా జాబ్ కార్డులిచ్చి పనిదినాలు కల్పించాలని కోరిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి పరిస్థితులలో జాబ్ కార్డు పేరుతో ఆన్లైన్ పేరుతో 12 వేల రూపాయల పథకాన్ని కుదించి లబ్ధిదారులను తగ్గించాలని చూస్తున్నారని అన్నారు. ఇలాంటి విధానాలు ప్రభుత్వం విరమించుకొని గ్రామ గ్రామాన భూమిలేని పేదలను గుర్తించాలని, ఐదు పది గుంటలు భూమి ఉన్న పేదలను కూడా ఈ పథకానికి అర్హులుగా తీసుకోవాలని, ప్రభుత్వము ఎకరం లోపు భూమి ఇచ్చి ఆ భూమిలో పంట పండడానికి అవకాశం లేకుంటే వారికికూడా 12 వేల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.12 వేల రూపాయల సాధన కోసం రానున్న కాలంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చేపట్టే పోరాటాల్లో అందరూ ముందు ఉండాలని కోరారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు అంజపల్లి లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులుసు సత్యం, సిఐటియు మండల కన్వీనర్ బొజ్జ శీను, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పులసరి వెంకట ముత్యం, నాయకులు బత్తుల శీను,రవి,పోలేపాక మధు, కాసం కృష్ణారెడ్డి, పులుసు సోమనారి, పెద్దింటి జగన్, ఉప్పుల రమేష్, బత్తుల తిరుమలేష్,కూసు పిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సాగు చేయని భూములను క్షేత్రస్థాయి పరిశీలనలో గుర్తించాలి

(మొదటిపేజీ తరువాయి)

జనవరి 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామసభలలో తెలియపర్చి వారిని రైతుబరోసా పథకంకు అనర్హులుగా గుర్తించాలని సూచించారు. తదుపరి సాగు చేసే ప్రతి ఎకరానికి సంవత్సరానికి 12వేల రూపాయలను రైతుబరోసా పథకం కింద ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో తహశీల్దార్ శ్యామ్‌సుందర్ రెడ్డి, డిప్యూటి తహశీల్దార్ సుక్కిమ్దిన్, మండల వ్యవసాయ అధికారి సందీప్, సర్వేయర్ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏ.యస్.ఐలకు యస్.ఐలుగా పదోన్నతి

*నల్గొండ జిల్లా బ్యూరో*

పదోన్నతి పొందిన యస్.ఐలకు పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని క్రమ శిక్షణతో, బాధ్యతగా పని చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ పోలీస్ శాఖ పై ప్రజల్లో నమ్మకం పెరిగే విధంగా పని చేయాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో 11 మంది ఏ.యస్.ఐలకు, యస్.ఐ లుగా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా ఎస్పీ స్టార్‌లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ పదోన్నతితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని, ప్రజలతో మమేకం అవుతూ బాధ్యతతో పని చేసి ప్రజల యొక్క మన్ననలు పొందే విధంగా పని చేయాలి అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాద పూర్వకంగా ఉంటూ వారి యొక్క సమస్యల అడిగి తెలుసుకొని బాధితులకు సరిఅయిన న్యాయం జరిగే విదంగా పనిచేయాలని అన్నారు. అప్పుడే పోలీస్ శాఖకు గౌరవం వస్తుందని, దానిని పెంపొందే దిశగా పనిచేసి నల్లగొండ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటా

## బిజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటానని బిజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి అన్నారు. మండలంలోని పలివెల గ్రామంలో ఇటీవల మరణించిన బిజెపి సీనియర్ కార్యకర్త బక్క శంకరయ్య మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆయన సోమవారం బక్క శంకరయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం తమ వంతు సహాయంగా రూ.10000/- ఆర్థిక సహాయంను అందజేశారు. అనంతరం ఇపర్తి గ్రామంలో బీజేపి నాయకుడు గోలి లింగస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంటులో పాల్గొని క్రికెట్ క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పెంబల్ల జానయ్య, బిజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనం వేణు కుమార్, జిల్లా కార్యదర్శి బొడిగ అశోక్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు భవన మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మాస శ్రీనివాస్, బిజెవైఏమ్ జిల్లా కార్యదర్శి పులకరం సైదులు, బీజేపి నాయకులు గోలి లింగస్వామి, జిల్లా నాయకులు మహేశ్వరం గాలయ్య,మండల ఉపాధ్యక్షులు చోల్లెటి బ్రహ్మాచారి, కర్నాటి శేఖర్ ,బక్క యాదయ్య, దళిత మోర్చా మండల అధ్యక్షుడు పందుల యాదయ్య, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి ఓడిగా స్వామి, లోడే నరసింహ, పంతంగి గోపాల్, బత్తుల వెంకన్న, మాత్ర నవీన్ రెడ్డి, ఎం.డి.మాజీద్, పెరమళ్ళ రాము తదితరులు పాల్గొన్నారు.

# చైనా మాంజతో వాహనదారుడికి గాయం





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట ప్రధాన రహదారిలో రోడ్డు పై వెళ్తుండగా మున్సిపల్ కార్యాలయం ముందు పతంగి మాంజ తగిలి ద్విచక్ర వాహనదారుడి గొంతుకు గాయం అయ్యింది. కొండపైకి దర్శనానికి వెళ్తున్న సమయంలో మాంజ తగిలి గాయం కావడంతో వాహనంపై నుండి ఒక్క సారిగా క్రింద పడిన వాహనదారుడు. వాహనం పై నుండి క్రింద పడడంతో వాహనంపై వెనుక ఉన్న వాహనదారుడి భార్యకు తలకు గాయం. ద్విచక్ర వాహనంపై నుంచి జారిపడటంతో అపస్మారక స్థితిలో వెళ్లిన ద్విచక్ర వాహనదారుడి భార్య అటుగా వెళుతున్న స్థానికులు గుర్తించి అంబులెన్స్‌కు సమాచారం అందించి చికిత్స నిమిత్తం 108లో భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలింపు చేపట్టారు.

# కారింగ్ సుశీల మృతదేహాన్ని సందర్శించిన పిల్లి రామరాజు యాదవ్



నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : కనగల్ మండలం బుడమర్లపల్లి గ్రామ సర్పంచ్ కారింగు జనయ్య మాతృమూర్తి కారింగు సుశీల అనారోగ్యంతో మరణించారు. వారి పార్థివ దేహాన్ని పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన బీజేపీ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్. ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ ఎంపీటీసీ యారెడ్ల సరస్వతి – సుధాకర్ రెడ్డి, బీజేపీ కనగల్ మండల ప్రధాన కార్యదర్శి దాసరి వెంకన్న, కనగల్ మండలం ఉపాధ్యక్షులు పంతంగి సైదులు బీజేపీ నల్గొండ మండల ఉపాధ్యక్షులు బుచ్చాల నాగ రాజు గౌడ్, కనగల్ మండల నాయకులు ఏటెల్లి సైదులు యాదవ్, కారింగు వినోద్ బొమ్మకంటి సైదులు, బొమ్మకంటి లింగస్వామి ముదిరాజ్, పల్లగోని సైదులు, జక్కల నవీన్, బీమనగోని సైదులు, భీమనగోని నవీన్ తదితరులు ఉన్నారు.

# రైతుల మోటార్, సర్వీస్ వైర్లను ధ్వంసం చేసిన దుండగులు

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామములో మంగళ రాత్రి గుర్తు తెలియని దుండగులు రైతుల వ్యవసాయ క్షేత్రంలోని బోరు మోటార్ సర్వీస్ వైరులను ధ్వంసం చేయడంతో పాటు కొంతమంది రైతుల వ్యవసాయ క్షేత్రం నుండి సర్వీస్ వైర్లను ఎత్తుకెళ్లారు. ఎర్ర పహాడ్ హైవే పక్కన గల జామ తోటను ధ్వంసం చేశారు. బికుమల్ల గ్రామంలోని పాలేరు వాగులో గల ఒక మోటర్‌ను ఎత్తుకెళ్లినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. బుధవారం ఉదయం రైతులు వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి చూసేసరికి మోటార్ సర్వీస్ వైర్లు కనిపించ కపోవడంతో వెతుక్కుంటూ వెళ్లేసరికి దాదాపుగా 12 మంది రైతుల సర్వీసు వైర్లను ఎత్తుకెళ్లినట్లు వారు గుర్తించారు.సర్వీస్ వైర్లు ధ్వంసం అయిన రైతులు అవిలేని నాగిరెడ్డి, కంచనపల్లి వెంకన్న, దంతాల ఇద్దప్ప,దంతాల రామస్వామి, అనంతుల విజయ్, కోడి అబ్బయ్య, వరికుప్పల వెంకన్న,వరికుప్పల సురేష్, రావుల వెంకట మల్లులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఇలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడుతున్న దుండగులను గుర్తించి తమకు న్యాయం చేయాలని రైతులు పోలీసులను కోరినట్లు వారు తెలిపారు.

# నిద్రాహారాలు మాని పనిచేయాలి : కొప్పుల వేణారెడ్డి



సూర్యాపేట, మేజర్‌న్యూస్ ః పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతరకు నిద్రాహారాలు మాని నూతన కమిటి పని చేయాలని పిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ సెక్రటరీ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వైట్‌హౌస్‌లో దురాజ్‌పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి దేవస్థానంకు నూతన కమిటి ఎన్నికైన సందర్భంగా కొప్పుల వేణారెడ్డిని కలిసి శాల్వాతో సత్కరించి పూల బుక్కెను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలోనే రెండోవ అతిపెద దురాజ్‌పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతర ఫిబ్రవరి 16న ప్రారంభమై 20 వరకు జాతర జరగనుందని, ఈ ఆలయ ట్రస్ట్ బోర్డు కమిటిని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్ని విధాలుగా ఆలోచించి పెద్దగట్టు లింగమంతుల స్వామి దేవాలయం కమిటి చైర్మన్‌గా పోలెబోయిన నర్సయ్య యాదవ్, కమిటి సభ్యులు కుర్ర సైదులు, వీరబోయిన సైదులు, సిరిపంగి సైదమ్మ, మెంతబోయిన లింగస్వామి, మెంతబోయిన చిన్న మల్లయ్య, పోలెబోయిన నరేష్‌పిళ్ళైలను నియమించడం జరిగిందన్నారు. ఈ కమిటి ద్వారా సూర్యాపేట ప్రాంతంలో ప్రశాంతంగా ఈ జాతరను విజయవంతం చేయాలని తెలిపారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఈ జాతరకు లింగ మంతుల స్వామిని దర్శించుకోవడం కొరకు లక్షలాది మంది భక్తులు వస్తారని వారికి అన్ని రకాల ఏర్పాట్లు ఈ కమిటి చేయాలనే తపనతోటి దామోదర్ రెడ్డి ఈ కమిటిని నియమించారని అన్నారు. గత జాతరకు ఐదు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసినట్టు సమాచారం ఉందని ఆ విషయాన్ని పెద్దలు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి దృష్టికి తీసుకవెళ్ళి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని రాంరెడ్డిని రాంరెడ్డి దామోదర్ రెడ్డి, రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి నాయకత్వంలో ఈ కమిటి ద్వారా కలిసి ఈ జాతరకు ఎక్కువ నిధులు తీసుకొచ్చే విధంగా కృషి చేస్తామని కాంగ్రెస్ తరపున తెలిపారు.

# ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని అన్నారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 2004–05 బ్యాచ్ విద్యార్థులు 20 ఏండ్లు పూర్తి కావడంతో పూర్వం చదువు చెప్పిన గురువులతో కలిసి వైభవంగా నిర్వహించారు. వివిధ హోదాలో స్థిరపడిన ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న 80 మంది పూర్వ విద్యార్థులు అందరు ఒకే వేదికపై కలుసుకొని అలనాటి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఎర్రంశెట్టి అంజయ్య, ఉపాధ్యాయులు ఎగ్గడి రామనాథం, బోళ్ళ సంజీవరెడ్డి, కర్నాటి శ్రీశైలం, సోమగాని వెంకటమహేశ్వర్, ఆనాటి అటెండర్లు దేవులపల్లి వెంకటేశ్వర్లు, చెరువుపల్లి సక్కుబాయమ్మ, 80 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# నెల్లికంటి పార్వతమ్మ మృతి బాధాకరం

## కాంగ్రెస్ పార్టీ మునుగోడు పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు

మునుగోడు, మేజర్‌న్యూస్ : నెల్లికంటి పార్వతమ్మ మృతి బాధాకరం అని కాంగ్రెస్ పార్టీ మునుగోడు పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు అన్నారు. మండలంలోని వెలగల గూడెం గ్రామానికి చెందిన సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం తల్లి నెల్లికంటి పార్వతమ్మ బుదవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆయన నెల్లికంటి పార్వతమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మునుగోడు తాజా మాజీ సర్పంచ్ మీర్యాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటి ఎన్నిక



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని అక్కలదేవిగూడెం గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటిని బుధవారం ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొంగల సతీష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి నూతన గ్రామ కమిటిని ఎన్నుకున్నారు. నూతన గ్రామ కమిటి అధ్యక్షులుగా కొంగల ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా పడిశాల అనిల్, ప్రధాన కార్యదర్శిగా కొంగల సురేష్, సహాయ కార్యదర్శిగా పడిశాల నాగరాజు, ప్రచార కార్యదర్శి పిడమర్తి హుస్సేన్, కార్యవర్గ సభ్యులు కొంగల సుధాకర్, కొంగల వినోద్, బోడుపుల నరేష్, పిడమర్తి మధు, పడిశాల వీరబాబు, పెరక మహేష్, చిలుముల శ్రీశైలంను ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎర్ర వీరస్వామి మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో ముందుకెళ్తూ ఏబిసిడి వర్గీకరణ అయ్యేంత వరకు పోరాడాలని సూచించారు. అనంతరం నూతన కమిటి సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా నాయకులు కొంగల రామలింగయ్య, జిల్లా రాజసింహ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సిరపంగి లింగస్వామి, మండల అధికార ప్రతినిధి మోల్గురి సునీల్, మండల ఉపాధ్యక్షులు బుచ్చిబాబు, గ్రామ నాయకులు కొంగల రామన్న, కొంగల రవి, కొంగల శ్రీమాన్, పడిశాల వినయ్, పెరక నవదీప్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీల విజేతలకు పట్టుచీరల పంపిణీ

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః మున్సిపాలిటి పరిధిలోని రెండవ వార్డులో మల్లన్ననగర్‌లో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు, రెండవ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోడి ఉపేందర్ యాదవ్‌జ్యోతి దంపతుల ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది.కోడి మల్లయ్య పేరుమీద ముగ్గుల పోటీలలో ప్రతిభ కబర్చిన పదిమంది విజేతలకు ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగన్నగౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లిఖార్జు న్‌రావు,ఎస్ఐ ముత్తయ్య చేతుల మీదుగా పట్టు చీరలను అందచేశారు.కాగా ముగ్గుల పోటీలలో ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు అందచేశారు.కార్యక్రమంలో జక్కుల మల్లయ్య, కౌన్సిలర్ జక్కుల శంభయ్య, కొత్తూరి క్రాంతికుమార్, గొల్లగోపు గురుమూర్తి,పిల్లి రవి,కంప గోపి,జక్కుల జయరాం,కోడి మణికంఠ, విజయ్ పాల్గొన్నారు.

**NOTICE**

**IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT JUDGE (MACT) AT KARIMNAGAR**

**M.V.O.P. No.[ 37 ] of 2023**

Between:

**Kukkala Swapna & others** ...Petitioners

And

**Kamre Vinod & Others** ...Respondents

To,

**R3]. Bobbili Mahesh S/o Lingaiah R/o Phanigiri Village of Nagaram Mandal of Suryapeta District. TS.**

Whereas the above named Petitioners had filed the above OP for Grant of Compensation an account of the death of kukkala suman caused in a motor Vehicle accident against you the R3 above stated and other respondents.

Please take notice that the above said OP is posted on **27-01-2025 at 10:30 A.M** before the above said Court for your appearance and counter if any in above subject matter, otherwise case will be called and determined as per law.

// BY ORDER OF THE COURT //

**[G. SRINIVAS GOUD]**
**# H.No.3-1-197/1,**
**Vasundra Nursing Home Complex,**
**Christian Colony KARIMNAGAR.**
**Mobile No.98498-36469**

# ఘనంగా సంక్రాంతి సంబరాలు




చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన సంక్రాంతి సంబరాలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మూడు రోజుల పండుగను దూర ప్రాంతంలో ఉన్న ప్రజలు వారి వారి గ్రామాలకు వచ్చి పండుగను జరుపుకున్నారు. సెలవు దినాలు కావడంతో గ్రామాలలో పిల్లలు, మహిళలతో పండుగ వాతావరణం నెలకొన్నది. చాలా రోజుల తర్వాత కలుసుకోవడంతో ఒకరినొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డి.అలివేలు సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మాజీ జెడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, భాజపా మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, ఎమ్మార్వో రమాకాంత్ శర్మ, నాంపల్లి సీఐ నవీన్ కుమార్, చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య, ఎంపీడీవో, వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ వేణుగోపాల్, అధికారులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

**భువనగిరి :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడాయిగూడెం



గ్రామంలో శ్రీ కృష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యూత్ సభ్యులైన కీర్తిశేషులు ముద్దసాని చందు గౌడ్ రాసాల మల్లేష్ యాదవ్ ఏర్పుల ఎల్లస్వామి యాదవ్ వట్టిపల్లి వెంకటేష్ గౌడ్ గార్ల జ్ఞాపకార్థంగా వీరి పవిత్రమైన ఆత్మ శాంతిని చేకూరాలని మౌనం పాటించి మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 128 మంది మహిళలు పోటీలో పాల్గొన్నారు ఇందులో 11 ఉత్తమ ముగ్గులకు బహుమతితోపాటు పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకు కన్సోలేషన్ బహుమతి అందజేశారు మొదటి బహుమతిగా పబ్బాల ఉమారాణి ద్వితీయ బహుమతిగా బబ్బురి మమత తృతీయ బహుమతిగా బండారి పద్మ 4వ బహుమతిగా ఏషబోయిన అక్షర 5వ బహుమతిగా ముద్దం మానస 6వ బహుమతిగా శెట్టి మహాలక్ష్మి 7వ బహుమతిగా కోట స్వాతి 8వ బహుమతిగా శెట్టి కావ్య 9వ బహుమతిగా సుక్కల సహస్ర 10వ బహుమతిగా తోటకూరి హంసాలు 11వ బహుమతిగా ప్రబ్బాల ప్రసన్న గెలుపొందారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ యూత్ అధ్యక్షులు జిట్ట నరేష్ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో సంక్రాంతి సందర్భంగా ప్రతి సంవత్సరం పండగ వాతావరణం నెలకొంటుందని పాల్గొని విజయవంతం చేసిన మహిళలకు ముఖ్య అతిథులకు శ్రీకృష్ణ యూత్ అసోసియేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శ్రీ కృష్ణ యూత్ గౌరవ అధ్యక్షులు శ్రీ కృష్ణ యాదవ సంఘం భువనగిరి మండల అధ్యక్షులు చుక్కల శంకర్ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో పండగల సందర్భంగా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను గ్రామంలోని మహిళలందరూ పాటిస్తూ ముగ్గుల పోటీలలో చురుకుగా పాల్గొని అద్భుతంగా ముగ్గులు వేసిన మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కనకుంట్ల రేఖ బాబురావు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రామంలో పండగ వాతావరణం సృష్టిస్తున్న శ్రీకృష్ణ యూత్ అసోసియేషన్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి భువనగిరి మండల అధ్యక్షులు చీర్క సురేష్ రెడ్డి, టిఆర్ఎస్ భువనగిరి మండల ప్రధాన కార్యదర్శి నీల ఓం ప్రకాష్ గౌడ్, బిజెపి భువనగిరి మండలం ప్రధాన కార్యదర్శి నాగ వినోద్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మాణిక్యం రెడ్డి, అధికార ప్రతినిధి మంగు నరసింహ, మాజీ సర్పంచ్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కోట పెద్ద స్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు శ్రీ దుర్గాదేవి ఉత్సవ కమిటీ అధ్యక్షులు బబ్బురి శంకర్ గౌడ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు శెట్టి సుమన్ యాదవ్ బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు శెట్టి వంశీ యాదవ్, విశ్వహిందూ పరిషత్ భజన మండలి కో కన్వీనర్ బండారు స్వామి, శ్రీ కృష్ణ యూత్ ప్రధాన కార్యదర్శి సుక్కల శ్రీశైలం యాదవ్, ఉపాధ్యక్షులు నోముల నరసింహ యాదవ్, కోశాధికారి నోముల శ్రీశైలం కార్యదర్శి శెట్టి శ్రవణ్ యాదవ్ కోఆర్డినేటర్ గొట్టేటి యాదగిరి ప్రచార కార్యదర్శి తోటకూరి వెంకటేశ్ యాదవ్ మాజీ అధ్యక్షులు రసాల రాజు యాదవ్ వల్లాల రాజు మాటూరి ఉపేందర్ శెట్టి అశోక్ శెట్టి శంకర్ గొట్టేటి వెంకటేష్ గొట్టేటి తిరుపతి చుక్కల రామకృష్ణ కలకుంట్ల స్వామి శెట్టి మహిపాల్ పాక లక్ష్మణ్ శ్రీకృష్ణ యూత్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** చౌటుప్పల మండలంలోని పంతంగి గ్రామ పదవ తరగతి 2014



స్నేహితులు ఘనంగా కనుమ సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలు స్నేహితులు మాట్లాడుతూ కనుమ సంబరాలు అంటే పశువులను ప్రేమించి రైతుల ను గౌరవించి పాడిపంటను సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు ఇరువురు కనుమ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. తూర్పు వంశీ, అంతటి నరేష్, గుత్తి మధు, ఆనగంటి ఉపేందర్,గుడ్డేట్టి నవీన్, చినుకని యువరాజ్ స్నేహితులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్థాయని గ్రామానికి చెందిన మాచర్ల



శ్రీశైలం అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామస్తులతో కలిసి క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీశైల మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక వికాసాన్ని, ఉత్సాహాన్ని కలిగిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. కౌండిన్య టీం కప్పు గెలుచుకుంది. కేశగోని సందీప్ గౌడ్ (కెప్టెన్), మామిడి మల్లేష్ గౌడ్ (వైస్ కెప్టెన్) కమిటీ సభ్యులు కప్పు అందుకున్నారు. ఉడుతల అభి గౌడ్, కేశగోని శంకర్, సిద్దగోని సైదులు, ముచ్చర్ల మధుకర్, ముచ్చర్ల సురేందర్, వడ్డపల్లి కార్తీక్, కేశగొని ప్రణవ్, మద్దెల శివ, ముచ్చర్ల ఉదయ్ కుమార్, బొల్లగొని శివ, సభ్యులు పాల్గొన్నారు. రన్నర్ ఆఫ్ టీం సభ్యులుగా పోలే మధు, పగడాల రామకృష్ణ, వినోద్, శంకర్, అశోక్, శివశంకర్, పోలే పరమేష్, రవీందర్, కిరణ్, జంగయ్య, పగడాల శివ, శివ, గ్రామస్తులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు. క్రికెట్ కిట్ స్పాన్సర్ మాచర్ల శ్రీశైలం, మొదటి బహుమతి 3500, రెండో బహుమతి 1500 ఇచ్చారు. క్రికెట్ కిట్టుకు 5000 రూపాయలు ఇచ్చారు.

**హుజూర్‌నగర్‌రూరల్ :** ఆనవాయితీగా వస్తున్న సంస్కృతి సాంప్రదాయాలను



కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్‌రావు,ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాముల శివారెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి,నాయకులు చిట్యాల అమర్ నాథ్‌రెడ్డిలు అన్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా మున్సిపాలిటి పరిధిలోని 11 వార్డు హరిజన వాడలో మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిల ఆశీస్సులతో పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యడవెల్లి వీరబాబు,సోషల్ మీడియా ఇంచార్జి కందుకూరి రాము ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ముగ్గుల పోటీలను వారు పరిశీలించారు. ముగ్గుల పోటీలలో ప్రతిభ కబర్చిన మహిళలకు దాతలు దేవరం అనితప్రభాకర్‌రెడ్డి, దేవరం రమారామిరెడ్డి,బొడ్డు భారతమ్మ,మాజీ జడ్‌పిటిసి గల్లా వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ కస్తాల శ్రావణ్‌కుమార్ సహాకారంతో బహుమతులను వారు అందచేశారు. కార్యక్రమంలో ఐఎన్‌టియూసి మండల అధ్యక్షుడు మేళ్లచెర్వు ముక్కంటి, కస్తాల సైదులు,ముత్తయ్య, చింతిర్యాల నాగయ్య,మీసాల శరత్, సోమపంగు వీరబాబు,కస్తాల దిల్,రెడపంగు రాము,కస్తాల రవీంద్ర,కస్తాల సైదులు, మేళ్లచెర్వు సురేష్,కాలనీ మహిళలు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్‌రూరల్ :** పట్టణ పరిధిలోని గోవిందాపురంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా అంబేద్కర్ లయన్‌యూత్, మహాత్మ జ్యోతిరావుపూలే సంఘాల ఆధ్వర్యంలో బుధవారం బ్యాడ్మింటన్ పోటీలు రసవత్తరంగా జరిగాయి. ఈ పోటీల్లో మొత్తం 16 మంది క్రీడాకారులు,8 టీంలు డబుల్ క్రీడాకారులు పాల్గొనగా, మొదటి బహుమతి బాలెబోయిన వినోద్,గొర్రె వీరబాబు, ద్వితీయ బహుమతి పాలడుగు ధనుంజయ్, బొప్పని రాజుటీంలు గెలుపొందాయి. విజేతలకు బహుమతులను



కౌన్సిలర్ చిలకబత్తిని సౌజన్య, హైదరాబాద్ ఎస్ఐ పి.శ్రావణ్‌కుమార్‌లు అంద చేశారు. ఈ పోటీలో క్రీడాకారులు బండి భాస్కర్, కోల నాగేశ్వరరావు, సామరాజు, గొట్టె ముక్కల శ్రీనివాస్,అసోదు శ్రీనివాస్,కందుల వెంకటేశ్వర్లు, పాలడుగు రాజు, బాపనపల్లి వేణు, పాలడుగు రాకేష్,పాలడుగు శ్రావణ్,జెట్టి ప్రసాద్, బోపని సిద్ధు, చిలకబత్తిని జయరాజు, ఇట్టిమళ్ల మధు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్‌రూరల్ :** మున్సిపాటి పరిధిలోని సీతారాంనగర్‌లో 25వ వార్డులో



కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జి సులువ చంద్రశేఖర్ నాగలక్ష్మీల ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీలను మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డిలు ముగ్గుల పోటీలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముగ్గుల పోటీలలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొనడం పట్ల పోటీల నిర్వాహకులు చంద్రశేఖర్‌నాగలక్ష్మీ,కమిటీ సభ్యులను అభినందించారు. సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ముగ్గుల పోటీల న్యాయ నిర్ణేతలుగా ఎస్వీ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ కోతి శరణిరెడ్డి,18వ వార్డు కౌన్సిలర్ కుంట ఉపేంద్రసైదులు వ్యవహరించి ముగ్గుల పోటీల విజేతలను ప్రకటించారు. ప్రథమ బహుమతి పల్లె శిల్ప(బీరువా)ద్వితీయ పండగ అనూష( డ్రెస్సింగ్ టేబుల్),తృతీయ నలమాద కృష్ణవేణి( గ్రైండర్) చతుర్ద శ్రీలత( గ్యాస్‌స్టవ్),పంచమి ఉషారాణి (మిక్సీ),ఆరవ బహుమతి శీలం శిరీష( మిక్సీ), ఏడవ బహుమతి జ్యోతి( రైస్‌కుక్కర్), ప్రత్యేక బహుమతులను సిరంశెట్టి నాగమణి,నోముల స్వప్న,లింగనబోయని సుధాలు ప్రెషర్ కుక్కర్లు దక్కించుకున్నారు. కాగా ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి మహిళ కు కన్సోలేషన్ బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చలకూరి బాబు,సీనియర్ నాయకులు భాస్కరుని రామారావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు జక్కుల మల్లయ్య,కౌన్సిలర్లు కారింగుల విజయవెంకటేశ్వర్లు, జక్కుల వీరయ్య, కాంగ్రెస్ నాయకులు నందిగామ శ్రీను, వల్లపుదాసు కృష్ణగౌడ్,షేక్ సైదామేస్త్రీ,అబ్దుల్ రజాక్‌బాబా,ఆవుల నాగేశ్వరరావు, దగ్గుబాటి బాబురావు,రెడపంగు రాము,కస్తాల సైదులు,కస్తాల రవీందర్,పగిడి నాగేంద్రబాబు, ముగ్గుల పోటీల నిర్వాహక కమిటీ సభ్యులు దగ్గుపాటి రమేష్,పిల్లి శివ, పట్టేటి శ్రీకాంత్, గొట్టెముక్కల నాగరాజు పాల్గొన్నారు.

**పెన్‌పహాడ్ :** మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఒగ్గు దేవయ్య ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవయ్య మాట్లాడుతూ ప్రతి సంక్రాంతి పండుగ రోజున గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తామని, ఈ పోటీలు నిర్వహించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి పోకల ప్రనైని, రెండవ బహుమతి ఒగ్గు యోగిత, మూడవ బహుమతి పేరపంగి సంజన, నాల్గవ బహుమతి మామిడి మౌనిక, ఐదవ బహుమతి కందుకూరి బేబీలకు నగదు అందించారు. ఈ కార్యక్రమంలో ఒగ్గు సతీష్, గజ్జల నాగయ్య, ఒగ్గు రవి, మామిడి మల్సూర్, ఒగ్గు శేఖర్, కత్తుల లింగయ్య, మామిడి సందీప్, మచ్చ సాగర్, మీసాల బాబు, గాజుల సాలమ్మ, సావిత్రమ్మ, ఎలిశమ్మ తదితరులు పాల్గొన్నారు.

**చివ్వెంల :** మండల పరిధిలోని చందుపట్ల(బి) గ్రామంలో బుధవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మహిళలకు చైతన్య యువజన మండలి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. కాలనీలోని మహిళలు పెద్దఎత్తున హాజరై ముగ్గుల పోటీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైతన్య యువజన మండల అధ్యక్షులు బాషిపంగు సునీల్ మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే పండుగలను మనమందరము ఆనందంగా జరుపుకోవాలని తెలిపారు. ఈ ముగ్గుల పోటీలో మొత్తం ఐదు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి సిగ కల్పన 6000, షీల్డ్, రెండవ బహుమతి కిరణ్‌మై 5వేలు, షీల్డ్, మూడవ బహుమతి సీలోజ్ అనురాధ 3500, నాల్గవ బహుమతి శిగ రమ్య, ఐదవ బహుమతి గుణగంటి సుజాతలు గెలుపొందారు. చిన్న పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు సింగిల్ డాన్స్ అండ్ గ్రూప్ డాన్స్ మొదటి బహుమతి శిగ శృతి, రెండవ బహుమతి సిరివెన్నెల, బెలూన్ గేమ్, మ్యూజికల్ చైర్స్, బాల్‌గేమ్, ఇతర ఆటలలో పిల్లలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వాసు, గ్రామీణ పేదల సంఘం జిల్లా కార్యదర్శి కొనకంచి వీరభద్రయ్య, యువజన మండల సభ్యులు ఎర్ర సుమన్, ఎర్ర చిన్న కృష్ణ, అభిమాళ్ళ అశోక్, శ్యాంప్రసాద్, గుడ్డేటి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# కురుమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన బీర్ల ఐలయ్య



రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండలం చల్లూరు గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం 2025 క్యాలెండర్‌ను బుధవారం ప్రభుత్వం విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జి క్యామ మల్లేష్ ఆవిష్కరించారు. అంతకుముందు విప్ బీర్ల ఐలయ్యకు, క్యామ మల్లేష్‌కు చల్లూరు కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కురుమలు అంత ఐక్యంగా ఉండి, మిగతా కులాలను కలుపుకొని రాజ్యాధికారానికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, ఆలేరు మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, బీఆర్ఎస్ యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య,మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మాజీ జెడ్పిటిసి తోటకూరి అనురాధ, కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు గవ్వల నరసింహులు, కురుమ సంఘం మండల అధ్యక్షులు వస్పరి సుధాకర్, కౌడే మహేందర్, కురుమ సంఘం నాయకులు చేట్కూరి కుమార్, దిడ్డిగా రమేష్, బింగి కరుణాకర్, మీస బాల మల్లయ్య, చల్లూరు తాజా మాజీ సర్పంచ్ వంచ వీర రెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడగ పెంటయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, బొంత సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేత క్యామ మల్లేష్‌కు సన్మానం



రాజపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండలం చల్లూరు గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంటు ఇంచార్జ్ క్యామ మల్లేష్‌ను రాజపేట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో మండల కమిటీ పొట్టి మర్రి చౌరస్తా వద్ద ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు ఎర్రగోకుల జస్వంత్, నాయకులు పల్లె సంతోష్, బెడిద వీరేశం, బొంగోని ఉప్పలయ్య, అంకతి సుదర్శన్, ఆకిరెడ్డి నరసయ్య, వీరితోపాటు యాదగిరిగుట్ట మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, కౌడే మహేందర్, గవ్వల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలి

## – బర్రె జహంగీర్

భువనగిరి, మేజర్‌న్యూస్ : పతంగులను ఎగురవేసిన బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ చైనా మాంజ వాడొద్దు అని ప్రజలకు ఇబ్బందులు చేయొద్దు కోరారు. భువనగిరి మున్సిపల్ పట్టణంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. మంగళవారం భువనగిరి మున్సిపల్ పట్టణంలో బర్రె జహంగీర్ భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పతంగులను ఎగురవేసి సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పురుగులు ఎగురవేసి యువత విదేశీ మాంజలు ముఖ్యనంగా చైనా దేశ మాంజ వాడొద్దు సహనాముతో యువకులు మతసామరస్యంతో హిందూ, ముస్లింలు భువనగిరి



నియోజకవర్గంలో కలిసిమెలిసి సోదరాభావంతో ఇదే విధంగా ప్రతి సంవత్సరం పండుగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన హాజరై పతంగులను ఎగురవేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాల్య నాగరాజుఓబీసీ ప్రెసిడెంట్, పిట్టల బాలరాజ్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి, సోమ రవీందర్ రెడ్డి, గ్యాస్ చిన్న, మాదగోని కిషన్, జువ్వగాని శ్రీధర్ గౌడ్, ఎండి అఖిల్, ఎండి కరీం, డాకూరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# గో పూజలో గో సేవలో గాదె శ్రీనివాస్




భువనగిరి, మేజర్‌న్యూస్ : వాసవి క్లబ్ బోనగిరి వారి ఆధ్వర్యంలో స్థానిక శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం శబరినగర్ భువనగిరి యందు కనుమ పండుగ సందర్భంగా గోపూజ గో సేవలో కార్యక్రమంలో భాగంగా బచ్చు సోమేశ్వర్, మార్తా సంతోష్ కుమార్ గాదె శ్రీనివాస్ దాతల సహకారంతో నాలుగు బస్తాల దాన ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు బిజ్జాల మహేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బచ్చు రమేష్ కోశాధికారి జంగాల హనుమంతరావు రీజియన్ చైర్మన్ పాలకుర్తి వేణుమాధవ్, మాజీ అధ్యక్షులు మంచాల రిషికేష్ నూనె వెంకటేశ్వర్లు చీకటిమల్ల రాములు మరియు మాజీ ప్రధాన కార్యదర్శి గాదె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల పరిధిలోని వింజమూరు గ్రామంలోని బట్టుగూడెంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి అయాలన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, సంక్రాంతి పండుగ సంబరాలలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం దేవాలయాలకు పెద్దపీట వేస్తుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్, రవి నాయక్, మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, మాజి ఎంపీటీసీ సదానందం, నాయకులు రాజు, ఆంధ్ర రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి ఆలయంలో అధ్యయనోత్సవాలు పరిసమాప్తి





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి సన్నిధిలో అధ్యయనోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈనెల 10వ, తేదీన ప్రారంభమైన అధ్యయనోత్సవాలు నేటితో ముగిశాయి. ఆరు రోజుల పాటు ఉదయం సాయంత్రం వివిధ అలంకార సేవలో భక్తులకు దర్శనమిచ్చిన నారసింహుడు బుధవారం చివరి రోజు అధ్యయనోత్సవాల్లో భాగంగా లక్ష్మీనరసింహ స్వామి అలంకరణలో ఆలయ తిరు మాడ వీధిలో సేవపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు.స్వామి వారిని నరసింహ స్వామి అలంకారంలో నయన మనోహరంగా వజ్ర వైడూర్యాలతో అలంకార సేవపై చూడముచ్చటగా వివిధ రకాల పుష్పాలతో ఆలయ అర్చకులు తీర్చిదిద్దారు, మేళతాళాలు, మంగళ వాయిద్యాల హోరు నడుమ,వేదపండితుల వేదపారాయణాలు దివ్య ప్రబంధ పారాయణల మధ్య ప్రత్యేక పూజలతో స్వామివారి చివరిరోజు అధ్యయనోత్సవాలు వైభవోపేతంగా జరిగాయి.అనంతరం లక్ష్మీ నరసింహ స్వామి అవతార విశిష్టతను ఆలయ అర్చకులు భక్తులకు తెలిపారు. అధ్యయణోత్సవాలు జరిగే ఆరు, రోజులు మొక్కు కల్యాణం, శాశ్వత కల్యాణం, సుదర్శన నారసింహ హోమం సేవలు రద్దు చేసిన ఆలయ అధికారులు నేటి నుండి పున్నప్రారంభించనున్నారు.

# క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తాయి

## కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మందుల బీరప్ప



మునుగోడు, మేజర్‌న్యూస్ : క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తాయని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మందుల బీరప్ప అన్నారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా మండలంలోని కోరటీకల్ గ్రామంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి క్రికెట్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ మహిళకు ముగ్గుల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తాయన్నారు. యువత సమాజ సేవ విద్యతో పాటు క్రీడలలోనూ రాణించాలన్నారు. అనంతరం గెలుపొందిన బహుమ తులు అందచేశారు. ఈ కార్యక్రమంలో మందుల బీరప్ప, గ్రామ శాఖ అధ్యక్షుడు దండు లింగస్వామి, ఆరకంటి పాపయ్య, మునుగోటి దయాకర్, మందుల అంజయ్య, గంజి ధనంజయ, ఐతరాజు పెద్దలు, అద్దంకి రామలింగం, అద్దంకి సుమన్, మందుల పాండు, ఎల్లంకి రమేష్, చిలక రాజు నరసింహ, పాలంచ సైదులు, బొల్లం యాదయ్య, బొల్లం శీను, కోతాటి బిక్షమయ్య పాల్గొన్నారు.

## ప్రతి నిరుపేదని ఆదుకోవడమే నా లక్ష్యం

### - కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముదిరాజ్ రమేష్



**కోయిలకొండ మేజర్ న్యూస్:** గ్రామ గ్రామా ల్లో ఉన్న నిరుపేదలకు ఏ సమస్య వచ్చినా ఆదుకోవడానికి తమ వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముదిరాజ్ రమేష్ తెలిపారు. మండలంలో ఉన్న పెరికివిడ్ గ్రామపంచాయతీ లోని నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మౌలిక వసతులు అందించి ఆదుకోవడం జరిగిందని ఆయన తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి, ధన్ పల్ రెడ్డి, పెర్కివిడ్ శ్రీను పాల్గొన్నారు.

## కందేన్‌పల్లిలో క్రికెట్ టౌర్న మెంటు

### -ప్రైజేస్ అందించిన మాజీ ఎంపిటిసి అంజి



**దామరగిద్ధ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కందేన్ పల్లి గ్రామంలో సంక్రాంతి సందర్భంగా 13వ తేదీ నుండి మూడు రోజులపాటు క్రికెట్ టోర్నమెంట్ పోటీలను మాజీ ఎంపీటీసీ అంజి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది విజేతలకు మొదటి బహుమతి కెప్టెన్ నవీన్ కుమార్ టీం అదేవిధంగా రెండవ బహుమతి నగేష్ గౌడ్ టీం బహుమతులు అందించి వారిని అభినందించారు కార్యక్రమంలో ఆయా గ్రామాల యువకులు క్రీడల్లో పాల్గొన్నారు

## మలాల రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్‌ను సన్మాంచిన యువకులు



**.దామరగిద్ద మేజర్ న్యూస్:** జాతీయ మలాల ఐక్య వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ ను మండల యువకులు పుట్టి అంజి శ్రావణ్ వ్యవసాయ విస్తరణ అధికారి అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా నాయకులు సెలెట్ నరేష్ అదేవిధంగా గ్రామ యువకులు శాలువాతో ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొన్నారు

## స్పెషల్ బస్సు పేరిట నార్మల్ బస్సులో టికెట్ తీస్తే ఆర్టీసీ అధికారులు జాగ్రత

### -రఘువీర్ యాదవ్ అడ్వకేట్ ఆర్టీసీ అధికారులకు హెచ్చరిక



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** హిందూ పండుగలకు ప్రయాణికుల కోసం వేసిన స్పెషల్ బస్సులలో మామూలు టికెట్ కన్నా మూడింతలు టికెట్ ధరలు పెంచి ప్రయాణికుల పైన భారం మోపి అక్రమంగా వసూలు చేస్తున్నారని అదే అదునుగా చూసుకొని ఆర్టీసీ అధికారులు నార్మల్ బస్సుల్లో కూడా స్పెషల్‌బస్సు టికెట్ తీస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని న్యాయవాది రఘువీర్ యాదవ్ ఆర్టీసీ అధికారులకు బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. అలాంటి పొరపాటు ఆర్టీసీ అధికారులు చేస్తే వారిని వదిలి పెట్టే ప్రసక్తి లేదని అవసరమైతే కోర్టు మెట్లు ఎక్కడం తప్పదని కావున ఆర్టీసీ అధికారులు అలాంటి తప్పు చేయకుండా ప్రయాణికులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని సూచించారు. జిల్లాలో ఏ బస్సు డిపో నుండి నడిచే బస్సులలో పొరపాట్లు జరుగుతే ఆర్టీసీ అధికారులపై ఉపేక్షించేదిలేదని మా దృష్టికి వస్తే తీవ్ర పరిమాణాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.

## పేకాట రాయలను పట్టుకున్న పోలీసులు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** మండలపరిధిలోని మాన్దొడ్డి గ్రామా సమీపంలో పేకాట స్థావరాలపై రాజోలి పోలీసులు దాడులు చేసి పట్టుకున్నారని రాజోలి ఎస్ఐ జగదీష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం రాజోలి మండల పరిధిలోని గ్రామంలో పేకాట ఆడుతున్న 8 మందిలో ఇద్దర్నీ పట్టుకోవడం జరిగిందని మిగతా ఆరుగురు వ్యక్తులు పరారయ్యారని పట్టుబడిన వారి నుండి 6100 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై జగదీష్ తెలిపారు.

# కేపీఎల్‌లో రాంసింగ్ నాయక్ తాండ ఘన విజయం

## -హోరా హోరీగా తలబడిన రాంసింగ్ నాయక్ తాండ కోళ్లగుట్ట తాండ జట్లు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కోళ్లగుట్ట తాండ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు వద్యావత్ భాస్కర్ నాయక్ తన తమ్ముడైన కీర్తిశేషులు వద్యావత్ లక్ష్మణ్ నాయక్ స్మారకార్థం నిర్వహించిన కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఈనెల10వ,తేదీ నుండి14వ,తేదీ వరకు నాలుగు రోజులుగా 30 క్రికెట్ టీములు పాల్గొనగా,ఫైనల్లో రాంసింగ్ నాయక్ తాండ,కోళ్లగుట్టతాండ టీములు హోరా హోరీగా ఆడి చివరగా రాంసింగ్ నాయక్ తాండ జట్టు మొదటి స్థానంలో, కోళ్లగుట్ట తాండ రెండో స్థానంలో నిలిచింది.క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సభకు నవాబుపేట్ ఎస్ఐ విక్రమ్,లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విస్లావత్ చందర్ నాయక్ లు పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేసినారు. నవాబుపేట్ ఎస్ఐ విక్రమ్ మాట్లాడుతూ యువత క్రీడలతోపాటు జీవితంలో తమ కాళ్ళపై తాము నిలబడే ఆటను ఎంచుకొని ఉద్యోగంలో స్థిరపడాలని అన్నారు.యువత సమాజంలో చెడు వ్యసనాలకు పోకుండా గ్రామానికి స్ఫూర్తిగా ఉండాలని అన్నారు. కీర్తిశేషులు లక్ష్మణ్ నాయక్ జ్ఞాపకార్థం వారి సోదరుడు భాస్కర్ నాయక్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు.లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విస్లావత్ చందర్ నాయక్ మాట్లాడుతూ ఒకప్పుడు లంబాడి తండాలలో ఎంతోమంది యువత విద్యకు దూరంగా ఉండేవారని,భారత రాజ్యాంగంలో డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన హక్కుల వల్ల,రిజర్వేషన్ వల్ల ప్రతి లంబాడి తండాలో ప్రతి విద్యార్థి పైచదువులు చదివి ఉన్నత స్థానంలో నిలుస్తున్నారని అన్నారు. విద్య ద్వారానే మన తలరాతలు మారుతాయని అన్నారు.ప్రథమ స్థానములో నిలిచిన రాంసింగ్ నాయక్ తాండ జట్టుకు12,500 నగదుతో పాటు టోపీని అందించడం జరిగింది.రెండవ బహుమతి కోల్లగుట్ట తండా జట్టుకు6,500 నగదుతో పాటు ట్రోఫీని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేతావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కేతావత్ భాస్కర్ నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొల్లూరు ఖాజా మైనోద్దీన్,అమ్మాపూర్ మాజీ నరసింహులు గురుకుంట రాజశేఖర్,పోమాల నరేష్,లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు వద్యావత్ తులసి రామ్ నాయక్,మండల అధ్యక్షులు మూడవత్ సంతోష్ నాయక్,ప్రధాన కార్యదర్శి మంగేష్ నాయక్ మహమ్మద్ కేతావత్ గోపాల్ నాయక్,దేశ్యా నాయక్,ప్రకాష్ నాయక్,అంతయ్య,బి.జంగయ్య,గౌరయ్య,వివిధ పార్టీల నాయకులు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, యువత, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి : సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి,ఆంజనేయులు




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఈనెల 25 నుండి 28వ తేదీ వరకు సంగారెడ్డి లో జరగనున్న సిపిఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి, ఆంజనేయులు తెలిపారు. ఆదివారం పట్టణంలోని సిపిఎం కార్యాలయం వద్ద మహాసభల వాల్ పోస్టర్ ను విడుదల చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభల సందర్భంగా సిద్దిపేటలో మొదటి రోజు ప్రజాప్రదర్శన భారీ బహిరంగ సభ నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్రంలో చేపట్టిన ప్రజా ఉద్యమాలు సాధించిన విజయాలపై మహాసభలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ పై నిర్ణయం తీసుకుంటారన్నారు, మహాసభలకు ముఖ్య అతిథులుగా పార్టీ పోలీట్ బ్యూరో సభ్యులు బృందాకరత్ బివి, రాఘవులు హాజరైతారని అన్నారు. మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సి. ఆంజనేయులు, రంగారెడ్డి జిల్లా నాయకులు కానుగుల వెంకటయ్య, పార్టీ నాయకులు బోల్లె జగన్, లక్పతి, బక్కయ్య, మహేష్ తదితరులు ఉన్నారు.

## రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం - బిఎస్పీ జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని జోగులాంబ గద్వాల జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు అన్నారు. మహనీయుల సిద్ధాంతను భవిష్యత్ తరాలకు ఇవ్వాలని అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జన కళ్యాణ్ దివస్ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. బైక్ ర్యాలీ వైఎస్ఆర్ చౌరస్తా నుండి డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వరకు సాగిందన్నారు. ర్యాలీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు ప్రారంభించారు. అంబేద్కర్ విగ్రహం దగ్గరకు చేరుకున్న అనంతరం అంబేద్కర్ విగ్రహంకు పులామల వేసి నివాళి అర్పించారు. జన కళ్యాణ్ దివస్ (బిఎస్పీ చీఫ్ బెహన్ మాయావతి జన్మదినం) సందర్బంగా కేక్ కట్ చేసి అనంతరం స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మణి కుమార్, ప్రధాన కార్యదర్శి రేపల్లె రాజు,జిల్లా కార్యదర్శి వెంకటేష్ నాయక్, గద్వాల నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సవారన్న, అలంపూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కోళ్ల మోహన్ రాజు,మల్దకల్ మండల ప్రధాన కార్యదర్శి రామ్ పోగు నరేష్ కుమార్, ఆకేపోగు లక్ష్మన్న, ఆకేపోగు భాస్కర్, కాశపోగు నాగరాజు, ఎస్, ఉపేందర్, దేవన్న, శాంతి రాజు, ఎర్రన్న, జయరాం, తీమోతి, జమ్మన్న, చరణ్,ఆకేపోగు సురేష్, ఆకేపోగు నగేష్, రాఘవేందర్, రాముడు, ఇతరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ యువ నాయకుని ఔదార్యం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి,మాజీ డిసిసి అధికార ప్రతినిధి,కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి జనంపల్లి దుష్యంత్ రెడ్డిలను స్ఫూర్తిగా తీసుకొని పోమాల్ గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొందుటి నరేష్ పో మాల్ గ్రామంలో"సంక్రాంతి ముగ్గుల పోటీలు"వాలీబాల్ పోటీలు"నిర్వహించి విజేతలకు నగదు బహుమతిని అందించి తన ఔన్నత్యాన్ని చాటుకున్నాడు,ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందించటానికి ముఖ్య అతిథిగా మండల మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం హాజరైనారు,ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ హరలింగం మాట్లాడుతూ సంక్రాంతి పండగను పురస్కరించుకొని ఇలాంటి హోల్లాద కరమైన పోటీలు నిర్వహించినందుకు కొందుటి నరేష్ ను అభినందిస్తూ, గ్రామాలలో పండగల సందర్భంగా క్రీడా పోటీలు గాని ముగ్గుల పోటీలు గాని నిర్వహించడం వలన మన గ్రామం అంతా ఒక్కటే అనే ఐక్యమత్యం పెరుగుతుందని,ఇలాంటి స్ఫూర్తిదాయక పోటీల వల్ల భావితరాలకు మార్గదర్శకంగా ఉంటుందని, ప్రతి వ్యక్తి లోపల ఉన్నటువంటి కళా నైపుణ్యాలను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించాలని,ఈ పోటీలలో పాల్గొన్న పోమాల్ సోదరీమణులందరూ చక్కటి ప్రతిభ కనబరిచారని,బహుమతులు వచ్చిన వారే గొప్పని కాదని, పోటీల్లో పాల్గొన్న వారందరూ గొప్పవారేని పేర్కొన్నారు,సంక్రాంతి ముగ్గుల పోటీలలో 1వ, బహుమతి బుడ్డోళ్ల దీపిక,2వ,బహుమతి గొడుగు నర్సమ్మ,3వ,బహుమతి కోత్తోళ్ల శ్రద్ధ,4వ,పిడుగు స్వాతి, 5వ,ఇట్యాల నవనీత,6వ,ఉషమ్మగారి ఉమామహేశ్వరి లకు చైర్మన్ నగదు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పంతులు నారాయణ గౌడ్, ఇట్యాల రాంచెంద్రయ్య,మందుల నర్సయ్య, కుక్కింద రాములు, వడ్ల శ్రీను,మందుల యాదయ్య, దేవునిపల్లి కుమార్,బుడ్డోళ్ల గోపాల్,కొండన్నోళ్ల నర్సిములు, దేవునిపల్లి చెంద్రయ్య,కొండన్నోళ్ళ అంజయ్య, పిడుగు మచ్చేందర్,పిడుగు సంధ్యారాణి, పత్తేపురం యశోద, సల్కెరవి, దార రాము, ఇట్యాల కేశవులు, చింతకింది బచ్చయ్య,జాజిమొగ్గ కృష్ణయ్య, గొడుగు రామకృష్ణ ,బుడ్డొల్ల వెంకటేష్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేటలో సంక్రాంతి వేళ రంగురంగు ముగ్గులతో మురిసిన ముంగిల్లు





**నారాయణపేట మేజర్ న్యూస్:** సంక్రాంతి పర్వ దినాన్ని పురస్కరించుకొని గీత మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో మంగళవారం సిబ్బందికి రంగవల్లికల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు ప్రముఖ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ విశ్వనాథ్ స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ గీత బహుమతులను అందించారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికులకు అండగా ఐఎన్‌టియూసి

### – ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్‌: విద్యుత్ కార్మికులకు అండగా ఐఎన్‌టియూసి ఉంటుందని ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ అన్నారు. బుధవారం పట్టణంలో ఐఎన్‌టియూసి అనుబంధ సంఘమైన టిజిఈఈ 327 డివిజన్ యూనియన్ నూతన సంవత్సర క్యాలెండర్,డైరీని ఆయన యూనియన్ నాయకులతో కలసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాగన్నగౌడ్ మాట్లాడుతూ ఐఎన్‌టియూసి జాతీయ అధ్యక్షుడు డా.సంజీవరెడ్డి చొరవతో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సహకారంతో విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు అండగా ఉంటానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ డివిజన్ అధ్యక్షులు సురేష్,గురవయ్య,నాగరాజు,బాబురావు, నరసింహారావు,రామకృష్ణ, శ్రీమన్, రాజు, వెంకట్ పాల్గొన్నారు.

# గ్రామ స్థాయి క్రికెట్ టోర్నీలో సెంచరీ సాధించిన చెరుకు నితిన్ గౌడ్




బీబీనగర్, మేజర్‌న్యూస్ : మండలంలోని వెంకిర్యాల గ్రామంలో వెంకిర్యాల ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పింక్ పాంథర్స్ జట్టు తరపున ఓపెనర్‌గా బరిలో దిగిన యువ క్రికెటర్ చెరుకు నితిన్ గౌడ్ కేవలం 37 బంతుల్లో 106 పురుగులు చేసి నాటౌట్‌గా నిలిచి జట్టుకి విజయం అందించాడు.గత 6 సంవత్సరాల నుండి వెంకిర్యాల ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని మొట్ట మొదటి సారిగా నితిన్ గౌడ్ తక్కువ బంతుల్లోనే సెంచరీ సాధించి రికార్డు సృష్టించడం అభినందనీయని టోర్నమెంట్ నిర్వహకులు,క్రీడాకారులు తెలిపారు.అంతే కాకుండా గ్రామ ప్రజలతో పాటు క్రీడాకారులు హర్షం వ్యక్తం చేసి నితిన్ గౌడ్‌ను ఘనంగా సన్మానించారు.గ్రామ స్థాయి క్రీడలను ప్రపంచానికి చాటిచెప్పే విధంగా క్రీడల్లో రాణించి,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# శంకర్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

### – జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్‌నాయక్

దామరచర్ల,మేజర్‌న్యూస్‌: రమావత్ శంకర్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతావత్‌శంకర్‌నాయక్ అన్నారు.



బుధవారం మండల పరిధిలోని కేతవత్ తండాకు చెందిన రమావత్ శంకర్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడంతో బుధవారం శంకర్‌నాయక్ శంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు.కాగా తండాకు చెందిన ఉద్యోగులు, యువకులు,పెద్ద మనుషులు కలసి శంకర్ కుటుంబానికి రూ. 1,16,000 వేల ఆర్థిక సహాయాన్ని శంకర్‌నాయక్ చేతుల మీదుగా శంకర్ కుటుంబ సభ్యులకు అందచేశారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సైదమ్మసీతారాం,మండల పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్,మాతృనాయక్, సంతోష్,బాల,రవి, నాగు,మోహన్, హోలీ, రఘు నాయక్,సురేష్,రవీందర్,శ్రీను,పవన్,దినేష్, మత్రు పాల్గొన్నారు.

# వైభవంగా ముగిసిన ధనుర్మాస ఉత్సవాలు



హుజూర్‌నగర్‌రూరల్ ,మేజర్‌న్యూస్ : పట్టణంలోని శ్రీ వేణుగోపాల సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో బుధవారం పవళింపు సేవతో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా ముగిశాయి. బుధవారం ప్రాతఃకాలంలో గోదాదేవి, రంగనాథ స్వామి వివాహానంతరం పట్టణ పురవీధుల్లో పల్లకిలో ఊరేగించారు. సాయంత్రం అద్దాల మండపాన్ని వివిధ రకాల పూలతో అలంకరించారు. అన్నమయ్య భజన మండలి కళాకారులు పాడిన భజన కీర్తనలు భక్తులను అలరింప చేశాయి. కార్యక్రమంలో ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి, అర్చకులు రాఘవాచార్యులు,మురళీకృష్ణమాచార్యులు, నరసింహాచార్యులు,భాస్కరాచార్యులు, భక్తులు కోట సూర్యప్రకాష్‌రావు, గుండా రమేష్, కెవిఎన్‌మూర్తి, అశోక్,బెల్లంకొండ సైదులుగౌడ్, నందయ్య, కాంతయ్య, వెన్న పద్మ, వంకాయల పద్మ, భారతమ్మ,పిచ్చమ్మ పాల్గొన్నారు.

# పేదలకు సోలార్ లైట్స్ పంపిణీ



గరిడేపల్లి,మేజర్ న్యూస్‌: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని పరెడ్డిగూడెంలో కందుల వీరనారాయణరెడ్డికస్తూరి, కందుల పూర్ణి కిషోర్ కుమార్తె పూర్విక‌రామ్‌లు గ్రామంలోని 62 పేద కుటుంబాలకు రూ.96వేలు విలువగల సోలార్ లైట్స్‌ను బుధవారం ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని పేదలకు సహాయం చేయడం ఎంతో సంతృప్తినిస్తుందన్నారు.

# సెల్‌ఫోన్ డ్రైవింగ్ ప్రమాదకరం ట్రాఫిక్ ఎస్సై సాయిరాం

సూర్యాపేట, మేజర్‌న్యూస్ : మీ కుటుంబానికి మీ అవసరం ఉంది కాని సెల్ ఫోన్‌తో కాదని సూర్యాపేట ట్రాఫిక్ ఎస్సై సాయిరాం అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులో సెల్‌ఫోన్ డ్రైవింగ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, వాహనాలు వేగంగా నడిపి ప్రమాదాలకు గురికావద్దని కోరారు. రహదారి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు




లైసెన్సు రద్దు చేసి వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల నియంత్రణ కోల్పోయి ప్రమాదాలకు కారణమవుతుందన్నారు. అకస్మాత్తుగా ఎదురుగా ఏదైనా వస్తే వాహనంపై నియంత్రణ కోల్పోయి వాహనదారులు ప్రాణాల పైకి తెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండి ప్రమాదాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ముస్లీం కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన గండూరి కృపాకర్



సూర్యాపేట, మేజర్‌న్యూస్ : విద్యానగర్ 45వ వార్డులో నివాసం ఉంటున్న పేద ముస్లీం కుటుంబానికి చెందిన ఫయినుద్దీన్ రేష్మల కుమార్తె సీమ వివాహం సందర్భంగా వారి కుటుంబానికి చేయూతగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ బుధవారం పదివేల రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ముస్లీం కుటుంబంలో వివాహం సందర్భంగా జరిపే ఖర్చులకు తనవంతు సహాయం చేసినట్లు వివరించారు. మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు జగదీష్‌రెడ్డి పేదింటి ముస్లీం కుటుంబంలో ఆడ కూతురు వివాహం జరిపితే షాదిముబారక్ పథకం ద్వారా లక్ష రూపాయలు అందించేవారని గుర్తు చేశారు. పలువురు వార్డు ప్రజలు ఆయనకు అభినందనలు తెలిపారు.

# బతకాలంటే యుద్ధం చేయాలా ?

త్రిపురారం, మేజర్‌న్యూస్ : ఏలికలకు రైతులు అక్కరలేదేమో...! కానీ ఈ దేశానికి రైతులు కావాలి... భూమిని బువ్వగా మార్చి ప్రజల ఆకలి తీర్చడానికి ఈ దేశానికి రైతులు కావాలి. అందుకు వారికి భూమి కావాలి... సాగుకు సాయం కావాలి. నెత్తురు చెమటగా చేసి, సత్తువ ధారపోసి మన్నును అన్నంగావించే వ్యవసాయం వారికి ఫలసాయం కావాలి.... మన ఏలికలకు రైతులు అక్కరలేదు కానీ, రైతుకు ఆధారమైన భూమి కావాలి. భూమి మీద గాలి, నీరు, మట్టితో పాటు భూమి తన గర్భంలో దాచుకున్న అనంతమైన సంపద కావాలి. ఎవరి కోసం..? ప్రజల కోసమే అనుకుంటే పొరబాటు..! కంపెనీల కోసం... కంపెనీల యజమానుల కోసం..!! ఎందుకంటే వారి సేవకే ఈ ప్రభుత్వాలు. ఇవి పైకి ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలుగానే కనిపిస్తాయి. కానీ ఇవి కార్పొరేట్లు కోరుకున్న ప్రభుత్వాలు. వీరు తలచుకుంటే అమెరికాలో నిలువెల్లా టెంపరితనం నిండిన ట్రంప్‌నైనా అధ్యక్షుడిని చేయగలరు, ఇండియాలో గుజరాత్‌ను రక్తసిక్తం చేసిన మోడీనైనా ప్రధానిని చేయగలరు. కానీ అక్కడ ట్రంపైనా, ఇక్కడ మోడీ అయినా సేవలు చేయవలసింది ఈ కార్పొరేట్ కంపెనీలకే... వారి కృూఎషి మొత్తం ప్రకృూఎతి సంపదను, మానవ శ్రమను కొల్లగొట్టి వీరికి కట్టబెట్టడానికే. ఇప్పుడు ప్రపంచమంతటా జరుగుతున్న ఈ తతంగమే దేశంలోనూ జరుగుతున్నది. మన రాష్ట్రంలోనే కాదు దేశమంతటా రైతుల్లో చెలరేగుతున్న అసంతృూఎప్తి జ్వాలలన్నీ దీనికి సూచికలే..!

దిక్కుతోచక రైతులు పంటలను తగుల బెట్టుకోవడం, మార్కెట్ యార్డుల వద్ద ధర్నాలు చేయడం మాత్రమే చూసిన దేశానికి తొలిసారిగా 'సమ్మె' సెగను చూపించారు మహారాష్ట్ర రైతులు. లక్షలాది లీటర్ల పాలను బజారులో పారించి, టన్నుల కొద్ది కూరగాయలను వీధుల్లో కుమ్మరించి, వేలాది గేదెలతో రహదారులను దిగ్బంధనం చేసి ప్రభుత్వానికి దిమ్మతిరిగేలా చేశారు మధ్యప్రదేశ్ రైతులు. వీళ్లేం చేస్తారులే అన్న అధికారుల అలసత్వానికి, ప్రభుత్వ అహంకారానికి తిరుగుబాటు రుచి చూపించారు తెలంగాణ రైతులు. వీరందరికంటే ముందు మోడీ స్వరాష్ట్రంలోనే ఈ పోరాటాలకు శ్రీకారం చుట్టారు గుజరాత్ రైతులు. దేశం నడిబొడ్డున మన ప్రభుత్వాల చేతకాని తనాన్ని ఎలుగెత్తి చాటారు తమిళ రైతులు. కానీ మన ప్రభుత్వాలేం చేస్తున్నాయి. ఆవేదన ఆపుకోలేక సమ్మెకు దిగిన రైతును నిర్దాక్షిణ్యంగా నిర్బంధించింది మహారాష్ట్ర ప్రభుత్వం. గుండె మంటను తట్టుకోలేక రోడ్డెక్కిన రైతుకు "తూపాకీ గుండ్ల"తో సమాధానం చెప్పింది మధ్యప్రదేశ్ ప్రభుత్వం. కడుపు మండి కండ్లు తెరిపించే ప్రయత్నం చేసిన రైతుకు సంకెళ్ళు వేసింది తెలంగాణ ప్రభుత్వం. ఇంతకీ వీరు చేసిన నేరమేమిటి..? ప్రభుత్వాలే ప్రకటించిన ఉచిత విద్యుత్, సాగునీరు కావాలన్నారు. రుణమాఫీని గుర్తుచేసారు. పాల ధరను పెంచమన్నారు. చేసిన కష్టానికి, పెట్టిన పెట్టుబడికి తగిన ధర అడిగారు. ప్రజాస్వామ్యంలో వారికి ఆ మాత్రం హక్కులేదా..? కాళ్ళకింద నేల కరిగిపోతుంటే, రెక్కల కష్టం నక్కల పాలవుతుంటే రైతులేం చేయాలి పోరాడటం తప్ప...!

నేటికీ మనది వ్యవసాయ దేశం. 70శాతం మంది ప్రజలు వ్యవసాయం మీదే ఆధారపడి జీవిస్తున్నారు. ఆ ప్రజలనే పట్టించుకోని ఈ ప్రభుత్వాలనేమనాలి. గతంలో రైతులకు చేతల్లో ఏమీ చేయకపోయినా కనీసం మాటల్లోనైనా రైతే దేశానికి వెన్నెముక అనీ, జై జవాన్.. జైకిసాన్.. అని నినదించేవారు ఏలికలు. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వంలో ఆ మాత్రం ప్రస్తావన కూడా కనిపించకపోవడం ఈ ప్రభుత్వ వైఖరిని చెప్పకనే చెవుతోంది. అధికారంలోకి రాకముందు మేనిఫెస్టోల్లో తప్ప అధికారంలోకొచ్చాక రైతుల ఊసే మరిచిపోయారు. రైతులకు రుణమాఫీ అన్నారు. దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ అప్పునపడ్డ రైతులెందరూ.

# గురుకుల పాఠశాలలో చేరి ఉన్నత స్థాయికి ఎదగాలి



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : వెనకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు గురుకుల పాఠశాలలో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని గురుకులాల సిబ్బంది మహేశ్వరం మారయ్య మర్రిగూడ మండల కేంద్రంలో కరపత్రాన్ని విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలో పేద నాణ్యతమైన విద్యను అందిస్తుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, అమరవీరుల ఆశయాల సాధన సమితి ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు కొలుకులపల్లి యాదయ్య, ఎలిమినేటి సత్తిరెడ్డి, రిపోర్టర్ పల్లె యాదయ్య, గొట్టిముక్కుల దేవేందర్, ఈద రాములు, దుబ్బ నరసింహ, భీమ నాయక్, కొండాపురం సురేష్ పాల్గొన్నారు.

# "సూర్య" క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : ఎమ్మెల్యే మందుల సామెల్ సూర్య దినపత్రిక2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం హైదరాబాదులోని వారి నివాసంలో సూర్యాపత్రిక తుంగతుర్తి మండల రిపోర్టర్ పల్లా సత్యనారాయణతో కలిసి ఆవిష్క రించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రశ్నించడంలో 18సంవత్సరాల అనుభవం కలిగిన పత్రికా సూర్య పత్రిక అని కొనియాడినారు. సమాజంలో పత్రికల యొక్క ప్రాముఖ్యత చాలా ముఖ్యమైనదన్నారు. ప్రభుత్వా నికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకా లను ప్రజలకు చేరవేయడంలోనూ, అదేవిధంగా ప్రజల యొక్క అవసరాలను ప్రభు త్వం దృష్టికి తీసుక వెళ్లడంలోను పత్రికల పాత్ర చాలా కీలకమైనదని అన్నారు.

# బిఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

నూతనకల్, మేజర్‌న్యూస్ : బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్ నేపథ్యంలో మండల కేంద్రంలోని బిఆర్ఎస్ నాయకులను పోలీసులు మంగళవారం ముందస్తుగా అరెస్టు చేసి మండల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నియంత పాలన కొనసాగిస్తూ ప్రజల వైపు మాట్లాడిన నాయకులందరినీ అరెస్టు చేయడం సరికాదని, ఇకనైనా పద్ధతిని మార్చుకోవాలని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో మొగుళ్ళ వెంకన్న, దేవిరెడ్డి మల్లారెడ్డి, మూరగుండ్ల సైదులు, ఉప్పుల వీరు యాదవ్,వీరమల్ల యాదగిరి, సురేందర్,నరేష్, రాంబాబు,సంతోష్,మోహన్, కోటేష్ తదితరులు ఉన్నారు.



# శోభాయమానంగా జరిగిన శ్రీ స్వర్ణగిరీషుడి తిరువీధి ఉత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్ధమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. బుధవారం సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో, శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు. ఉదయం 10:30లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో, పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సిపిఆర్ఓ అయోధ్య రెడ్డి స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకోవడం జరిగింది. సాయంత్రం 6:30కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు.

# కాంగ్రెస్ కార్యకర్తల ఫ్లెక్సీని చించివేసిన గుర్తు తెలియని వ్యక్తులు



దామరచర్ల,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని వాడపల్లి గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని చించివేయడం పట్ల కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు డి.చెన్నయ్య,నాగయ్య,జి.రామయ్య, ఎం.గురుమూర్తి, ఎస్.వసంత్‌లు బుధవారం ఆందోళన వ్యక్తం చేశారు.

# రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డు ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని ఆర్డీవో ఎం.కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఎస్ జగదీష్ కుమార్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా పథకంలో ఎకరాకు 12,000 రూపాయలను ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. భూభారతి పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తీర్ణం ఆధారంగా పట్టాదారులకు రైతు భరోసా సహాయం అందజేయబడుతుందని అన్నారు. వ్యవసాయ యోగ్యం కానీ భూములను రైతు భరోసా నుండి తొలగించాలని అన్నారు. రైతు భరోసా పథకం కు ఈనెల 26 నుండి అమలు చేయబడుతుందని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి రెండు విడతలుగా ఒక్క విడత 6000 చొప్పున సంవత్సరానికి 12000 ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రేషన్ కార్డు దరఖాస్తు చేసుకున్న వారికి సంవత్సర ఆదాయము 1,50,000 వరకు ఉండాలని, మూడు ఎకరాల తరి, ఏడు ఎకరాలు కుష్కి లోపు ఉండాలని అన్నారు .గ్రామాల్లో ఇండ్లు లేని నిరుపేదలను పారదర్శకంగా సర్వే నిర్వహించి నివేదికను 26వ తేదీన గ్రామసభల్లో ప్రతిపాదించాలని తెలిపారు. అర్హులైన వారిని గ్రామసభల్లో గుర్తించి నివేదికను కలెక్టర్కు పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీ బాయి, తాసిల్దార్ దేశ నాయక్, ఏడిఏ శాంతి నిర్మల, ఏవో ఉమాశ్రీ, డి ఈ శైలేందర్, కార్యాలయ పర్యవేక్షకులు జే వినోద్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ కల్పన, ఆర్ఐలు జహంగీర్, రఘు రామారావు, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్,పంచాయతీ కార్యదర్శిలు, ఏ ఈ ఓ లు పాల్గొన్నారు.

# బహుమతులు అందజేసిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి మండలం తాజ్‌పూర్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సామాజిక సేవకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారి సొంత నిధులతో ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వివిధ రంగులతో రంగవల్లులను తీర్చిదిద్దారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు 1వ, 2వ, 3వ బహుమతులు కాకుండా పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకు చీరను బహుమతిగా అందించారు. డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ పండుగ రోజు గ్రామంలోని ప్రజలందరినీ ఈ కార్యక్రమం ద్వారా ఇలా కలుసుకోవడం చాల ఆనందంగా ఉందన్నారు. అంతేకాకుండా మహిళా అంటే కేవలం వంట ఇంటికే పరిమితం కాకుండా ఇటువంటి పోటీల్లో పాల్గొంటూ తన గుర్తింపు సాధించుకోవాలన్నారు. రాబోయే కాలంలో క్రికెట్ టోర్నమెంట్ వివిధ కార్యక్రమాలను చేస్తూ గ్రామ ప్రజలలో చైతన్యం నింపుతానాన్ని ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాజ్ పూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్, మాజీ ఉపసర్పంచ్ సంతోష శ్రీనివాస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు,గ్రామ వార్డు మెంబర్లు పల్లెపాటి బాలమణి, గంజి సందీప్ కుమార్, పండుగ కిరణ్, రాంపల్లి అరుణ్ కుమార్ మరియు వరిగంటి రమేష్ గౌడ్, బొమ్మరపు బాల్ రాజు, యస్. కే.యాకుబ్, యస్.కే.హైమద్, గ్రామ సెక్రటరీ వెంకటేశ్వర్లు, విలేకరులు గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

